TIMES OF VARTHA (23-01-24)ffF_times of varha main (13-2).qxd 1/23/2024 6:18 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | మంగళవారం, 23 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 199 | పేజీలు 08 | వెల : 6/-

# కొలువుదీరిన బాల రాముడు



8లో..

- ప్రధాని చేతుల మీదుగా ప్రాణ ప్రతిష్ట మహోత్సవం
- పట్టు వస్త్రాలు వెండి గొడుగును సమర్పించిన మోడీ
- 108 దీపాలతో రామచంద్రస్వామికి తొలి హారతి
- ఆలయం పై హెలికాప్టర్లతో పూల వర్షం
- ఐదు శతాబ్దాల స్వప్న సహకారం
- పాల్గొన్న వివిధ రకాల ప్రముఖులు
- నేటి నుంచి భక్తులకు రామ్‌లల్లా దర్శనం
- అయోధ్య భవ్య మందిరంలో రామ్‌లల్లా దర్శనం ఆరంభం
- రామాలయంతో పాటు నగరమంతటా పూల వర్షం కురిపించిన సైనిక హెలికాప్టర్లు
- స్వర్ణ వజ్రాభరణాలు, పుష్పమాలల అలంకరణతో మైమరిపించిన బాలరాముడు
- నిర్విఘ్నంగా పూర్తయిన చరిత్రాత్మక వేడుక,
- అయోధ్యలో ఉత్సవ వాతావరణం
- దేశ విదేశాల్లో ఘనంగా ఉత్సవాలు.. ఇళ్లలో రామజ్యోతి వెలిగించిన భక్తులు



## రాహుల్ యాత్రకు ఆటంకం




బారికేడ్లతో అడ్డుకున్న అసోం పోలీసులు మండిపడ్డ కాంగ్రెస్ అగ్రనేత

**దిస్‌పూర్ :** అసోంలోని నాగాన్ సమీపంలో ఉన్న హైబర్‌గాన్ వద్ద కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ యాత్రను సోమవారం రెండు గంటల పాటు నిలిపివేశారు. ప్రార్థనా స్థలమైన బటద్రవ థాన్ వద్దకు వెళ్లేందుకు రాహుల్ ప్రయత్నించగా పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ఉదయం భారత్ జోడో న్యారు యాత్రను ప్రారంభించిన రాహుల్ బటద్రవ థాన్ వైపు వెళ్లేందుకు ముందుకు కదిలారు. అయితే ఆ మార్గాన్ని పోలీసులు బారికేడ్లతో మూసివేశారు. ఈ ప్రాంతం వైష్ణవ గురువు, సంస్కరణవాది అయిన శ్రీమంత శంకరదేవ జన్మస్థలం. అసోంలోని వైష్ణవులకు ఇది అత్యంత పవిత్ర ప్రదేశం. బారికేడ్లు అడ్డుగా ఉండడంతో రాహుల్ యాత్ర ముం దుకు సాగలేదు. దీంతో ఆయన కార్యకర్తలతో పాటు నేల మీదే కూర్చుని 'రఘుపతి రాఘవ రాజా రామ్' అంటూ గీతాలు ఆలపించారు. రెండు గంటల అనంతరం థాన్‌ను సందర్శించేందుకు కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోరు, బటద్రవ ఎమ్మెల్యే శిబామొని బోరాను మాత్రం పోలీసులు అనుమతించారు. దీనిపై ఏఐసీసీ నేత జైరాం రమేష్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ థాన్‌ను సందర్శించాలని రాహుల్ భావించారని, అయితే పోలీసులు ఇద్దరు అసోం నేతలను మాత్రమే అనుమతించారని ఆరోపించారు. అయోధ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని వేలాది మంది ప్రజలు బటద్రవ థాన్‌కు వస్తారని, అందుకే రాహుల్‌ను అనుమతించలేమని, అయితే ఆయన సాయంత్రం మూడు గంటల తర్వాత ఈ ప్రాంతానికి రావచ్చని థాన్ యాజమాన్య కమిటీ అధ్యక్షుడు ఆదివారం స్థానిక ఎమ్మెల్యేకు లేఖ రాశారు. కాగా అయోధ్య కార్యక్రమం పూర్తయిన తర్వాత రాహుల్ థాన్ వెళ్లవచ్చని రాష్ట్ర

మిగతా 8లో..

## 'రియల్' అభివృద్ధికి ప్రాధాన్యం

రియల్ ఎస్టేట్‌ప్రతినిధి బృందానికి డిప్యూటీ సీఎం భట్టి హామీ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి తమ ప్రభుత్వం తగిన ప్రాధాన్యతనిస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇంగ్లండ్‌లోని థేమ్స్ నది మాదిరిగా మూసీ పరీవాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించామని, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం వల్ల హైదరాబాద్‌లో మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. సోమవారం సచివాలయంలో భట్టి విక్రమార్కను నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ తెలంగాణ విభాగం ప్రతినిధి బృందం కలిసింది. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మరింత అభివృద్ధి చెందేందుకు పలు సూచనలు, ప్రతిపాదనలను ఉప ముఖ్య మంత్రికి అంద చేసింది. భట్టిని కలిసిన వారిలో నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ తెలంగాణ విభాగం ప్రతినిధులు మేకా విజయసాయి, కె.శ్రీధర్‌రెడ్డి, కాళీ ప్రసాద్, దశరథ్‌రెడ్డి, చలపతిరావు, భూపాల్‌రెడ్డి, మారోజు శ్రీధర్‌రావు, అశోక్, రామిరెడ్డి వెంకట్ రెడ్డి, కె.కె.రెడ్డి తదితరులు ఉన్నారు. రాష్ట్ర ఖజానాకు భారీగా ఆదాయం సమకూర్చే వెల్త్ క్రియేటర్లను ఇబ్బంది పెట్టబోమని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చేందుకు చర్యలు చేపడతామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రియల్ ఎస్టేట్ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు.

మిగతా 8లో..



## కార్యకర్తలే కథానాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కెసిఆర్‌పై ప్రజల్లో సానుభూతి వెల్లువలా ఉంద ని, కాంగ్రెస్‌కు ఇప్పటికే అనేక వర్గాలు దూరం అయ్యాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టిఆర్ తెలిపారు. ఈ పరిస్థితిని పార్లమెంట్ ఎ న్నికల్లో సానుకూలంగా మలచుకోవాలని బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నల్గొండ లోక్‌సభ సన్నాహక సమావేశంలో కె టిఆర్ ప్రసంగించారు. తెలంగాణ భవన్‌లో సో మవారం నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ అగ్రనాయకులు హరీశ్ రావు, మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, నాయకులు బడుగుల లింగయ్య యాదవ్, రావుల చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులను ఉద్దేశించి కెటిఆర్ ప్రసంగించారు. జనవరి 3వ తేదీన ఆదిలాబాద్‌తో ప్రారంభమైన లోక్‌సభ సన్నాహక సమావేశాలు సోమవారంతో ముగిసాయని వెల్లడించారు. బిఆర్ఎస్ లోక్‌సభ సన్నాహక సమావేశాల తీరు చూస్తే కార్యకర్తలే పార్టీకి ధైర్యం చెప్పారని వివరించారు. కార్యకర్తల వల్లనే ఇన్నేళ్లు పార్టీ బలంగా ఉందని, బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే కథానాయకులని కెటిఆర్ అన్నారు. పార్టీకి, ప్రభుత్వానికి సమన్వయం లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఎదురైందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారని చెప్పారు. ఫిబ్రవరి మొదటి వారం నుంచి అసెంబ్లీ నియోజక వర్గాల సమీక్షలు మొదలవుతాయని వెల్లడించారు.

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
23-01-2024



## పాత బోధన్ ఏకశిల రామాలయంలో ప్రత్యేక పూజలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అయోధ్య నగరంలో శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండువగా కొనసాగింది. వేడుకలు పురస్కరించుకుని పాత బోధన్ పట్టణంలోని చావిడి వద్ద ఏకశిలా రామాలయాన్ని రంగు రంగుల పూలతో సుందరంగా ముస్తాబు చేశారు. సోమవారం ఏకశిలా రామాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెల్లవారు జామునుండి భక్తులు ఆలయానికి పెద్దఎత్తున తరలివచ్చారు. అనంతరం పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు బాగారెడ్డి, రాములు యాదవ్,చంద్రయ్య,కిరణ్ ,కడికే,శివ,భగత్,సరోజ,జయశ్రీ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రిపబ్లిక్ డే సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, ఫిషరీస్, రాష్ట్ర రోడ్డు రవాణా తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగుల ఎంపిక కోసం శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ, ఈ నెల 24వ తేదీ మధ్యాహ్నం లోపు వారి పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. జిల్లా సంక్షేమ శాఖతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో లబ్దిదారులకు ఆస్తులు, దివ్యంగులకు బ్యాటరీ వెహికల్స్, ఇతర ఉపకరణాల పంపిణీ కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి, అదనపు డీసీపీలు జయరాం, గిరిరాజు, జెడ్పి సీఈఓ గోవింద్, డీఆర్డీఓ చందర్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## బోధన్ లో కన్నుల పండువగా రామయ్య ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





బోధన్ పట్టణంలో అయోధ్య శ్రీ రామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ బాల రామ విగ్రహం ప్రాణ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండువగా కొనసాగింది. పట్టణంలోని శ్రీ రామ, హనుమాన్ మందిరాలను రంగు రంగుల పూలతో, విద్యుత్ దీపాలంకరణలతో సుందరంగా ముస్తాబు చేశారు. పట్టణంలోని శక్కర్ నగర్ లోగల శ్రీ రామ మందిరంలో స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల సౌకర్యార్థం పెద్ద తెరను ఏర్పాటు చేసి అయోధ్య రామ మందిరంలో జరుగుతున్న బాలరామ విగ్రహం ప్రాణ ప్రతిష్ట ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం వీక్షింపజేశారు. ఈ సందర్భంగా అయోధ్య కరసేవకులకు ఘనంగా సన్మానించారు. అనంతరం పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని గ్రామ చావిడి దగ్గర ఉన్న ఏక శిల శ్రీ రామలయంలో రాముల వారికి బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు తూము పద్మావతి శరత్ రెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం బ్రమ్మన్ గల్లీలో గల నిఖిల్ ధామ్ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన తెరపై శ్రీ బాలరామ విగ్రహ ప్రాణప్రతిష్ఠ ప్రత్యక్ష ప్రసారాన్ని భక్తులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో బోధన్ శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు అడ్లురి శ్రీనివాస్, గల్లా కమలాకర్, అజయ్, శంకర్, రామచందర్, కోటేశ్వరరావు, రేకం దాస్,కౌన్సిలర్లు శరత్ రెడ్డి,శ్రీకాంత్,పిట్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ ఖో ఖో టోర్నీ

### ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఆర్డిఓ రాజా గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా కోకో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ ఖో ఖో టోర్నీ అట్టహాసంగా ప్రారంభమైంది. నిజామాబాద్ డిస్ట్రిక్ట్ ఖోఖో సంఘం ఆధ్వర్యంలో 56 వ సీనియర్ ఛాంపియన్షిప్ ఫర్ మెన్ అండ్ ఉమెన్ టోర్నమెంటును శ్రీ కాకతీయ చేయుత చారీటబుల్ ట్రస్ట్, కమ్మ సంఘం బోధన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. పురుషుల విభాగంలో 15 జట్లు, మహిళల విభాగంలో 12 జట్లు పాల్గొన్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బోధన్ ఆర్డీవో రాజ గౌడ్, కమ్మ సంఘం చైర్మన్ శివ నారాయణ, ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ హరినాథ్ బాబు, ట్రస్టు ట్రెజరర్ శ్రీధర్, నిజామాబాద్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రెసిడెంట్ జీ. వి. భూమా రెడ్డి, జనరల్ సెక్రెటరీ ఎండి అతీఖుల్లా, మధుసూదన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగేశ్వరరావు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగీతరావు, విద్యా వికాస్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ వై. శ్రీనివాస్ రావు, ఇందూరు హైస్కూల్ బోధన్ కరస్పాండెంట్ కిషోర్ కుమార్, మాతృశ్రీ స్కూల్ కరస్పాండెంట్ సిరిగిరి దిగంబర్, వైస్ ప్రెసిడెంట్ గోపి, వైస్ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ నిజాంబాద్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ రాము, జిల్లా సంఘం మాజీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, కమ్మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి బయటపడుతుందనే భయంతోనే కేటీఆర్,హరీష్ రావు పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గత పాలకుల అవినీతి బయటపడుతుందని భయంతోనే కేటీఆర్, హరీష్ రావు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి విమర్శించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన పిసిసి ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంతిరెడ్డి రాజారెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడాన్ని గత ప్రభుత్వ టిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 50 రోజులుగా గత ప్రభుత్వం చేసిన అవకతవకలను, పాపాలను నిర్వీర్యం చేసిన వ్యవస్థలు అన్నింటిని ఒక దారిలో పెడుతుందని, కానీ కేటీఆర్, హరీష్ రావు ఎక్కడ వాళ్ళ డొల్లతనం అవినీతి బయటపడుతుందో అని భయపడి ఒకరు కరెంటు బిల్లు సోనియాగాంధీకి పంపుతామని, ఒకరు 4000 పెన్షన్ ఏమైందని పిచ్చికూతలు కూస్తున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఐదు సంవత్సరాలుగా నిరుద్యోగ భృతి పేరుతో, పేపర్ లీకేజీలతో ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను నిర్లక్ష్యం చేసిందన్నారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, వివిధ కార్పొరేషన్లలో తీసుకున్న అప్లికేషన్లను పరిశీలించకుండా ప్రజలను మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఆయన విమర్శించారు. కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా 100 రోజులలో పూర్తి చేస్తుందన్నారు. అందులో ఇప్పటికే రెండు హామీలను ప్రభుత్వం ఏర్పడిన మూడు రోజుల్లోనే అమలు చేయడం జరిగిందని, రైతుబంధు కూడా దాదాపు 50 శాతం వరకు పూర్తి కావడానికి సిద్ధంగా ఉందని మోహన్ రెడ్డి తెలిపారు. కానీ ఇవేవీ ఆలోచించని కేటీఆర్, హరీష్ రావు కేవలం కాలం గడపాలని కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు మాటలు మాట్లాడటం వారికి సరైన పద్ధతి కాదని మానాల హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు ఇదే విధంగా ప్రజలను మాయమాటలతో మోసం చేయాలని చూస్తే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు రోడ్లపై తరిమి కొడతారని అన్నారు. ఈ సమావేశంలో కైసర్, సర్దార్ నరేంద్ర సింగ్ పాల్గొన్నారు.

## ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 39 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి, జెడ్పి సీఈఓ గోవింద్, డీఆర్డీఓ చందర్, డీపీఓ జయసుధ, ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ వెంటవెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి వినతులపై తీసుకున్న చర్యల గురించి ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా సమాచారం తెలియజేస్తూ, ప్రజావాణి సైట్ లో పూర్తి వివరాలు అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీని సన్మానించి జిల్లా కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కామారెడ్డి జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ ను నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖలకు సలహాదారుడిగా షబ్బీర్ అలీ నియామకమైన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నగర అధ్యక్షుడు కేశవేణు, నరాల రత్నాకర్, గడిల శ్రీ రాములు, ఆకుల రాఘవేందర్ తదితరులు షబ్బీర్ అలీని ఘనంగా సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్సీ కవిత కౌంటర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మంత్రి పొన్నం ప్రభాకర్కు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దీటైన కౌంటర్ ఇచ్చారు.అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని రాజకీయాలకు అతీతంగా కోరుతుంటే ఎందుకు మీరు రాజకీయ రంగు పులుముతున్నారు.. భారత జాగృతి సంస్థ కోరడమే మీకు అభ్యంతరమా..? లేక అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేయడమే మీకు అభ్యంతరమా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. అసెంబ్లీలో బడుగులకు స్థానం ఇవ్వరా.. స్ఫూర్తిదాయక వీరులకు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా..? అంటూ సవాలు చేశారు. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే జాగృతి సంస్థ ద్వారా పోరాటం చేసి అసెంబ్లీ ఆవరణలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించాం అన్నారు. ఇప్పుడు కూడా అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటు కోసం రాజకీయాలకు అతీతంగా మరో పోరాటాన్ని సాగిస్తామన్నారు. భవిష్యత్తులో రాజకీయాల కోసం, స%శీ%కుచిత మనస్తత్వంతో, ఈ మహా కార్యాన్ని అవహేళన చేయరని ఆశిస్తున్నానన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే మహోన్నతుడు, అణగారిన ప్రజల్లో చైతన్యం నింపిన మహా మనిషి! అందుకే ఏప్రిల్ 11 నాటికి పూలే విగ్రహాన్ని తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని భారత జాగృతి తరుపునే కాకుండా యావత్ తెలంగాణ ప్రజల తరుపున వినమ్రంగా మరోసారి కోరుతున్నానన్నారు.

## కొండకల్లో కన్నుల పండుగగా శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ట

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్పల్లి:

శంకర్పల్లి పరిధిలోని కొండకల్ గ్రామంలో శ్రీరాముడి అభిషేక పూజలు చెసారు. అయోధ్య రామ జన్మభూమిలో "రామ మందిరంలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట" కార్యక్రమం సందర్భంగా కొండకల్ గ్రామం లో శ్రీరామ మందిరంలో సోమవారం శ్రీ సీతరాముడికి ప్రత్యేక పూజలు చేశారు. 500 సంవత్సరాల హిందువుల కల నెరవేరింది. ఆలయంలో పెద్ద ఎత్తున రాములోరి కార్యక్రమాలు జరిగాయి. ఉదయం నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రత్యేక ఊరేగింపులు, భజన కార్యక్రమాలు, అభిషేకాలు, శ్రీరామ పూజిత అక్షింతలచే ఆశీర్వచనాలు జరిగాయి. శ్రీ రామ మందిర ఆవరణలో ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేశారు. శ్రీరాముడిపై యావత్ భారతావనికి ఉన్న భక్తిని ప్రజలు చాటుకున్నారు. గ్రామం లో ప్రజలంతా ఆధ్యాత్మిక చింతనతోపాటు శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రత్యేక ఆసక్తిని కనబరిచారు. పట్టణంలోని ప్రధాన రోడ్లు, కాలనీ రోడ్లన్నీ కాషాయ జెండాలతో నిండిపోయాయి. భక్తులకు అన్నదానం ఏర్పాటు చెసారు, శ్రీ సీతరాములను ఇంటికి ఆహ్వానించి, టపాసులు కాల్చి, మరో దీపావళిని జరుపుకున్నారు. ప్రతి ఇంటి ముందు ఐదు నూనె దీపాలు వెలిగించారు. అయోధ్య నుండి ఇంటికి వచ్చిన అక్షింతలు తలపై వేసుకొని పెద్ద వారితో ఆశీర్వాదాలు తీసుకున్నారు.



TIMES OF VARTHA (23-01-24)fff_times of varha main (13-2).qxd 1/23/2024 6:18 AM Page 3



# యాదాద్రిలో ఘనంగా అయోధ్య శ్రీరామచంద్రుల ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలు





**ప్రజలు శ్రీరామచంద్రుల రామరాజ్యం కోరుకున్నారు..**

**రామాలయ నిర్మాణం హిందువుల స్వాభిమానానికి నిదర్శనం.**

**బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు పాశం భాస్కర్**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

దేశ ప్రజలు శ్రీరామచంద్రుల రామరాజ్యాన్ని కోరుకున్నారని, అయోధ్యలో రామాలయ నిర్మాణం దేశ హిందువుల స్వాభిమానానికి నిదర్శమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, ఆర్ఎస్ఎస్ విభాగం ప్రచారకర్త కాసం సత్యనారాయణ లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సోమవారం వివిధ పవిత్ర దేవాలయాలలో అయోధ్యలో నిర్వహించిన రామ్ లాలా శ్రీరామచంద్రుల ప్రాణ ప్రతిష్ట వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీరామచంద్రుల ప్రాణ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా పురవీధుల్లో భారీ ర్యాలీలను నిర్వహించారు. శ్రీరామ జయ జయ రామ అను రామ నామం కీర్తనతో ర్యాలీలు నిర్వహించారు. నల్గొండ చౌరస్తాలోని సీతారామ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామ తడాక్ భక్త భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 1990,1992 లో అయోధ్యకు వెళ్ళిన కర సేవలకు సత్కరించారు. భువనగిరి గంజ్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీగా పాల్గొన్న మహిళలు కోలాటాలు ఆడుతూ శ్రీరామచంద్రుల కృప కు ప్రాప్తులయ్యారు. అనంతరంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకాన్ని నిర్వహించారు. సాయంత్రం దీపాలంకరణతో పల్లకి సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఖాసం వెంకటేశ్వర్లు. ప్రముఖ వ్యాపారవేత్త పసునూరి నాగభూషణం, వెంకటేశం చింత రవి, కురెళ్ళ జనార్ధన్, భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్లు బుర్ర రాకేష్ ఉదయగిరి విజయకుమార్ ఆలయ కమిటీ అధ్యక్షులు రమేష్ పోకల రాజేందర్ పోతశెట్టి కరుణాకర్, బుర్ర నందయ్య, అనంతరం ఆలయ అర్చకులు కృపాసాగార్, ఫనిందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ విధంగా భువనగిరి పట్టణం హనుమాన్ వాడలోని చరిత్ర శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో శ్రీరాములవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని అభిషేకం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మంత్రం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ ఆలయ ధర్మకర్తలు కుక్కతో కృష్ణ, మెడబోయిన కృష్ణంరాజు, కుశంగుల జంగయ్య ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 500 ఏళ్ల నాటి హిందువుల కల నెరవేరింది



**ఖిల్లా రామాలయంలో పూజలో పాల్గొన్న బిజెపి**

**జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

500 ఏళ్ల నాటి హిందువుల కల నెరవేరిందని దినేష్ కులచారి పటేల్అన్నారు. సోమవారం నిజామాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి పటేల్ అయోధ్య రామ మందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా డిచ్పల్లి ఖిల్లా రామాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం అమృతపూర్ డిచ్పల్లి, ధర్మారం గ్రామంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 500 ఏళ్ల నాటి కల నెరవేరిందని దానికి ముఖ్య కారణం ప్రధానమంత్రి మోడీ అని అన్నారు. ఇకపై రానున్నది రామ రాజ్యం అని ప్రపంచ దేశాలలో భారత దేశం ఖ్యాతి వ్యాపించిందని అన్నారు. ప్రపంచ దేశాలలో ఆధ్యాత్మిక పరిమళాలు విరాజిల్లనున్నాయని అన్నారు. ప్రపంచం భారత దేశం వైపు చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిచ్పల్లి ఎంపీపీ గద్దె భూమన్న, శ్రీను, నాయకుడు శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి సాయి, వకీల్ సాయిలు, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరామ విగ్రహప్రతిష్ఠపన సందర్భముగా ప్రత్యేక పూజలు.

**మహా అన్నదానం.**

**డి జె పాటలతో ఊరేగింపు.**



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ట మహోత్సవ సందర్భముగా మాక్లూర్ కేంద్రములో, శ్రీసీతారామమందిరం ఆవరణలో శ్రీ సీతారాముల చిత్రపటానికి గ్రామస్తులు, శ్రీ సురేష్ పంతులుచేత ప్రత్యేకపూజలుచేశారు. ప్రజలు, ముఖ్యంగా యువకులు, గ్రామంలోని దేవాలయాలన్ని శుభ్రపరిచి ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామస్తులు, యువకులు కలిసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహంచారు. అయోధ్యబాలరాముని చిత్రపటాన్ని ప్రత్యేక వాహనం పై అలంకరించి,సాయంత్రం 6-00గంటలనుండి రాత్రి 9 -00గంటలవరకు గ్రామ సుభాష్ నగర్ కూడలి నుండి, జె డాన్సులతో, బానసంచా కాలుస్తూ,గ్రామప్రధానవిధులగుండా జైశ్రీరామ్ అంటు యువకులు, పెద్దలు, యువతులు, కలిసి బారి ఎత్తున ఊరేగింపు గావించారు. ఈ కారక్రమానికి మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు ఆధ్వర్యములో, ఎ ఎస్ ఐ గంగాధర్, హెడ్ కానిస్టేబుల్ అడెల్లు,వారి సిబ్బందితో కలిసి, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు. గ్రామంలోనిమహిళామణులు ప్రతి ఇంటిముందు దీపాలు వెలిగించి పండుగా జరుపుకొన్నారు. గ్రామంలోని చికెన్ దుకాణాలను, కల్లుబట్టీలు స్వచ్ఛందంగా మూసియుంచారు. గ్రామంలోపండుగవాతావరణము నెలకొన్నది. ఈ కార్యక్రమాన్ని శ్రీ రామలయకమిటి, హనుమాన్ చాలీసా పారాయణ కమిటీ, స్వాధ్యాయకమిటీ, యువత ముందుండి విజయవంతం చేశారు.

## కర సేవకులను సన్మానించిన ప్రజాప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద.

అయోధ్య రామాలయ నిర్మాణానికి జుక్కల్ నియోజకవర్గానికి చెందిన కొద్దిమంది వ్యక్తులు కర సేవకులుగా వెళ్లడం జరిగింది. వారి అందరిని అయోధ్యలో ప్రతిష్ఠితమైన రాముని విగ్రహం రోజు కరసేవకులను ప్రజా ప్రతినిధులుతో శాలువాతో సన్మానించడం జరిగింది. కరసేవకులుగా నియోజకవర్గ నుండి 30 మంది వెళ్లారని బిచ్కుంద వ్యవస్థ ప్రముఖ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీబీ పటేల్,మరియు జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మి కాంతా రావు,జుక్కల్ మాజీ శాసనసభ్యులు హనుమంతు సిందే,అరుణతార,ఎంపీపీ అశోక్ పటేల్,మాజీ జెడ్పిటిసి కమల్ కిషోర్ బట్టడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జునప్ప, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దర్పల్ గంగాధర్,శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు వాసవి నాగనాథ్, వెంకటరమణ, హనుమాన్ సేవా సమితి సభ్యులు అనిల్,సంజు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి పిర్యాదులను వెంటనే పరిష్కరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన ఫిర్యాదులను, వినతులను ప్రజల నుంచి జిల్లా అదనపు కలెక్టర్ స్వీకరించారు. అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు అదనపు కలెక్టర్ సిఫారసు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడారు. జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రజావాణికి మొత్తం 27 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, డి ఆర్ డి ఓ సాయన్న, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## లారీ ఎక్కిన రైలు ఇంజన్

**ఆసక్తి చూసిన ప్రజలు**



టైమ్స్ అఫ్ వార్త- సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం పద్మాజివాడి చౌరస్తా లో లారీ పై రైలు ఇంజన్ లారి వెలుతుండగా అక్కడి ప్రజలు ఆసక్తి కరంగా చూశారు. సోమవారం చౌరస్తాలో ఉన్న ప్రయాణికులు లారీ పై రైలు ఏంటని అక్కడ ఉన్న ప్రయాణికులు ఆశ్చర్యంగా చూశారు

## బోర్లంలో ఘనంగా రాముని ప్రాణ ప్రతిష్టమహోత్సవం

**గ్రామంలో భారీ ఊరేగింపు, అన్న ప్రసాదం వితరణ....**




టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలో అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాముని ఉత్సవ విగ్రహంతో గ్రామంలోని మూడు (3) హనుమాన్ ఆలయాలతో పాటు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం తో పాటు, గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. చిన్న పెద్ద అందరూ ఊరేగింపులో భజనలు చేస్తూ శ్రీరామ నామ జపం చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సరళా శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి శ్రావణి దేవేందర్ రెడ్డి, స్థానిక భక్తులు,ప్రజలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అండాలి



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

నిరూపేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందాలనేదే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్య మని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. కామారెడ్డి పట్టణంలోని నిజాం సాగర్ చౌరస్తాలో సోమవారం వికసిత భారత్ ఎల్ఈడి స్క్రీన్ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో వీధి వ్యాపారులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేస్తూ పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అంద జేస్తుందని తెలిపారు. రుణాలు సక్రమంగా చెల్లించిన వీధి వ్యాపారులకు బ్యాంకుల ద్వారా రెట్టింపు రుణాలు ఇస్తున్నాయని చెప్పారు. వీధి వ్యాపారులు లబ్ధి పొందిన తీరును ఈ సందర్భంగా లబ్ధిదారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా క్యాలెండర్లను,వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పాటల రూపంలో పాడి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి,లీడ్ బ్యాంక్ మేనేజర్ భార్గవ్, డిఎన్ఓ, ఎస్బిఐ మేనేజర్ వినయ్ చంద్ర,పి అర్ పి సునీత,తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు,వీధి వ్యాపారులు,రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## ఖిల్లా రామాలయంలో పూజలు నిర్వహించిన జాతీయ ఆర్చరీ క్రీడాకారిణి శ్రీనిక



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధి చెందిన ఖిల్లా రామాలయంలో జాతీయ ఆర్చరీ క్రీడాకారిని ముద్దుల శ్రీనిక ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఇందూరు నగరంలోని ఖిల్లా రామాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్రీడాకారిని వేద పండితుల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల ఎంపిటిసి సభ్యురాలు మద్దుల రాణి, ఖేలో ఇండియా ఆర్చరీ కోచ్ మద్దుల మురళి, చెల్లి శీర్షిక పాల్గొన్నారు.

## జెయన్‌టియు యూనివర్సిటీలో నేడు టేబుల్ టెన్నిస్ మేన్స్ టీమ్ సెలక్షన్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జె యన్ టి యు యూనివర్సిటీ లో గల ఇండోర్ స్టేడియం లో నేడు జె యన్ టి యు పరిధిలో గల పలు అనుబంధ కాలేజి విద్యార్థులు సెలక్షన్ లో పాల్గొన్నారు. ఇక్కడ ఎంపిక ఐనా క్రీడా కారులు చెన్నై లోని అంబేద్కర్ లా యూనివర్సిటీ లో సౌత్ జోన్ పోటీల లో పాల్గొననున్నారు. వచ్చే నెల ఫిబ్రవరి 1వ తేది నుండి 3వరకు ఎంపిక జరుగుతుంది. సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొ.ఎన్ యస్ దిల్లీప్. క్రీడాకారులు ల ఎంపిక కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ పర్యవేక్షణ లొ నిర్వహించారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
23-01-2024


# అయోధ్య శ్రీరామవిగ్రహ ప్రతిష్ఠపన ప్రత్యేక పూజలు

### మహా అన్నదానం..

### డి జె పాటలతో ఊరేగింపు..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ట మహోత్సవ సందర్భముగా మాక్లూర్ కేంద్రములో, శ్రీసీతారామమందిరం ఆవరణలో శ్రీ సీతారాముల చిత్రపటానికి గ్రామస్తులు, శ్రీ సురేష్ పంతులుచేత ప్రత్యేకపూజలుచేశారు. ప్రజలు, ముఖ్యంగా యువకులు, గ్రామంలోని దేవాలయాలన్ని శుభ్రపరిచి ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామస్తులు, యువకులు కలిసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయోధ్యబాలరాముని చిత్రప టాన్ని ప్రత్యేక వాహనం పై అలంకరించి, సాయంత్రం 6-00గంటలనుండి రాత్రి 9 -00 గంటల వరకు గ్రామ సుభాష్ నగర్ కూడలి నుండి, జె డాన్సులతో, బానసంచా కాలుస్తూ, గ్రామ ప్రధాన విధులగుండా జైశ్రీరామ్ అంటు యువకులు, పెద్దలు, యువతులు, కలిసి బారి ఎత్తున ఊరేగింపు గావించారు. ఈ కారక్రమానికి మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు ఆధ్వర్యములో, ఎ ఎస్ ఐ గంగాధర్, హెడ్ కానిస్టేబుల్ అడెల్లు,వారి సిబ్బందితో కలిసి, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు. గ్రామంలోని మహిళామణులు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి పండుగా జరుపుకొన్నారు. గ్రామంలోని చికెన్ దుకాణాలను, కల్లుబట్టీలు స్వచ్ఛందంగా మూసియుంచారు. గ్రామంలో పండుగ వాతావరణము నెలకొన్నది. ఈ కార్యక్రమాన్ని శ్రీ రామలయ కమిటి, హనుమాన్ చాలీసా పారాయణ కమిటీ, స్వాధ్యాయకమిటీ, యువత ముందుండి విజయవంతం చేశారు.



# ఎన్జీవోస్ కాలనీలో మారుమోగిన రామ నామం



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎల్ఈడి ఏర్పాటు చేసి భక్తులకు టెలికాస్ట్ ద్వారా శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని తిలకించేందుకు ఏర్పాటు చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి పండుగను అందరం కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపు కుంటామని అంతా ఒకచోట కలిసి అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్టను వీక్షించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు,తదితరులు, పాల్గొన్నారు

# "బేటీ బచావో...బేటీ పడావో" ప్రతిజ్ఞ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్





జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐ.డి.ఓ.సీ లోని కాన్ఫరెన్స్ హాల్ లో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంపై జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఆడపిల్లలను రక్షిద్దాం - వారిని చదివిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ మేరకు అంకితభావంతో కృషి చేస్తామని జిల్లా అధికారులు ప్రతిజ్ఞ చేస్తూ సంతకాలు చేశారు. అనంతరం జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం ఏర్పాట్లపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వ హించాలని అన్నారు. పాఠశాల స్థాయి విద్యార్థులతో పాటు ఇంటర్,డిగ్రీ విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించి,విజేతలకు బహుమతులు ప్రదానం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ పీ.డీ రసూల్ బీ,డీ.ఈ.ఓ దుర్గాప్రసాద్,డీ.ఐ.ఈ.ఓ రఘురాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంను కలిసిన కాదేపురం గంగన్న

టైమ్స్ ఆప్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని తెలంగాణలో గల ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం విషయమై హైదరాబాద్ లోని ప్రజా భవన్ నందు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాదేపురం గంగన్న సోమవారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒక్కో నియోజక వర్గంలో సుమారు 30 నుండి 50 వరకు వివిధ పత్రికలు, టీవీ ఛానల్ మీడియా సంస్థలలో దళిత, గిరిజన జర్నలిస్టులు పనిచేస్తున్నారని, వారంతా చాలీచాలని జీతభత్యాలతో అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్నారన్నారు. జర్నలిస్ట్ లలో కూడా దళిత, గిరిజన జర్నలిస్ట్ లు కూడాచాలా కీలకమని, దళిత గిరిజన జర్నలిస్టులందరికీ సంక్షేమం, అభివృద్ధి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, తమ ఎస్సీ ఎస్టీ జర్నలిస్టుల కోసం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నందు ఒక ఎకరం స్థలం కేటాయించాలని, అదేవిధంగా భవన నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయాలని కోరడమైనది. అలాగే రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులందరికి ఇంటి స్థలాలను ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని, తమ కోసం ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ ల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, అదేవిధంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిరాజ్, కార్యవర్గ సభ్యులు గైని భూమేష్, శేఖర్, లక్ష్మన్, అనంతరాములు, తదితరులు, పాల్గొన్నారు.

# నాగులవంచ లో శోభాయాత్ర.



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నాగులవంచ గ్రామంలో అయోధ్యలో బాలరామ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా రామాలయంలో గణేష్ పూజ అనంతరము నాగులవంచ వీధులలో శోభాయాత్ర చేసి భజన కార్యక్రమములు గొప్పగా నిర్వహించిన శ్రీరామ భక్తులు.

# శ్రీ రామ సీత లక్ష్మణ్ హనుమాన్ వేషధారణలో శిశు మందిర్ విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

శ్రీ సరస్వతీ శిశు మందిర్ బాన్సువాడ ఇంగ్లీష్ మీడియం పాఠశాల లోనందు సోమవారం నాడు అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు శ్రీరాముడు,సీత, లక్ష్మణుడు,హనుమంతుడు,శబరి వివిధ వేషాధారణలలో శోభాయాత్రగా రామ మందిర్ దర్శించుకుని ఆ తదుపరి పాఠశాలలో భజన, పూజా కార్యక్రమం నిర్వహించాము. ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని డిజిటల్ లైవ్ ద్వారా విద్యార్థులకు చూపించడం జరిగినది. ఆ తదుపరి ప్రసాద వితరణ గావించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అవుసుల మధుసూదన్ చారి, తోట సాయిబాబా, ప్రధానాచార్యులునాగిరెడ్డి, ఆచార్య బృందం, విద్యార్థిని, విద్యార్థులు, పోషకులు, తదితరులు, పాల్గొన్నారు.

# బడా పహాడ్ ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న మాజీ స్పీకర్ పోచారం, డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త ౨ బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం, వర్ని మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం బడాపహాడ్ (హాజ్రత్ సయ్యద్ షాదుల్లా హస్సేని బాబా దర్గా) ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు,మాజీ స్పీకర్, బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ,పోచారం సురేందర్ రెడ్డి. నేటి నుండి మూడు రోజులపాటు కొనసాగే బడా పహాడ్ ఉరుసు ఉత్సవాలలో గంధం చాదర్ పూలు ను హాజ్రత్ సయ్యద్ షాదుల్ల హుస్సేని బాబా దర్గాకు సమర్పించేందుకు భారీ ఊరేగింపుగా తరలివెళ్లారు. ఈ ఉర్సు ఉత్సవాలలో ముస్లిం మత పెద్దలు, భక్తులు, వర్ని మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీరాముని మహోత్సవ వేడుకలు

### రామనామ స్మరణతో మార్మోగిన పల్లెలు

### గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్





సధాశివనగర్ మండలంలోని గ్రామాల్లో శ్రీరాముని మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయోధ్య రామ జన్మభూమిలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ఆలయాలను శుద్ధిచేసి సర్వాంగ సుందరంగా రంగురంగుల పూలతో అలంకరించారు. జై శ్రీరామ్ జై శ్రీరామ్ నినాదాలతో గ్రామాల్లోని వీధులన్నీ రామనామస్మరణతో మార్మోగాయి. ఆలయాల్లో భజనలు, సంకీర్తనలు పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ఇండ్ల పై శ్రీరాముని జెండాలు కట్టి హిందూ ధర్మాన్ని చాటిచెప్పారు. 500 ఏళ్ల కల సాకారం అవుతున్న వేల అయోధ్యలోని రామ జన్మభూమిలో బాల రాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమం చారిత్రక ఘట్టాన్ని ప్రజలు తిలగించి పులకించి పోయారు. గ్రామాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి డి సి సభ్యులు, గ్రామస్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గణిత టాలెంట్ టెస్ట్ లో జిల్లాలో మొదటి ర్యాంకు సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థి



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ లో సదాశివనగర్ ఆదర్శ పాఠశాలకు చెందిన ఏ భవిత్ కుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలోనే మొదటి ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపల్ భానుమతి తెలిపారు. సోమవారం పాఠశాలలో గైడ్ టీచర్ బి దశరథ విద్యార్థి భవిత్ కుమార్ ను అభినందించారు. అదేవిధంగా మండల కేంద్రంలో నిర్వహించిన గణిత టాలెంట్ టెస్ట్ లో సైతం మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ ఏ భవిత్ కుమార్, ద్వితీయ సిహెచ్ వర్షాశ్రీ, తృతీయ కే కీర్తి లు స్థానాలను సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు అనిత శర్మ, విద్యారమణ, ఉపాధ్యాయులు రాజశేఖర్, రాజేందర్ పాల్గొన్నారు..

# యాడారం గ్రామంలో శ్రీ బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ పూజ



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

బిబిపేట మండలంలోని యాడారం గ్రామంలో అయోధ్యలో శ్రీ బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఆలయంలో విశేష పూజలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 8:00 కు గోపూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మూలవిరాట్ కు అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాడారం గ్రామంలోని భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.





# ప్రమాదకరంగా శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్‌ను తొలగించండి

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి

పట్టణంలోని 3వ వార్డు ఎస్సీ టెంపుల్ ఏరియాలో ప్రమాద భరితంగా, శిథిలావస్థలో ఉన్న సింగరేణి వాటర్ ట్యాంక్ తొలగించాలని ఏరియా వాసులు కోరుతున్నారు. ఈ మేరకు ఆదివారం సోమవారం చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ, చాలా సంవత్సరాల క్రితం సింగరేణి యాజమాన్యం పట్టణంలో నీటి ఎద్దడి తీర్చేందుకు ఏరియాలో వాటర్ ట్యాంక్ నిర్మించిందని, గత కొన్ని సంవత్సరాలుగా ఈ వాటర్ ట్యాంకును సింగరేణి యాజమాన్యం వినియోగించకోకపోవడంతో, వాటర్ ట్యాంక్ పగుళ్లు వచ్చి, శిథిలావస్థకు చేరుకొని, ప్రమాదకరంగా మారిందని తెలిపారు. ఈ వాటర్ ట్యాంక్ ను నిర్వహించిన సమయంలో దీంతో పాటు నిర్మించిన అన్ని వాటర్ ట్యాంకులను సింగరేణి యాజమాన్యం తొలగించగా, నేటికీ ఈ వాటర్ ట్యాంక్ ను తొలగించలేదన్నారు. వాటర్ ట్యాంక్ ఫిల్లర్లు, భీములు పగుళ్లు తేలి, పెచ్చులు ఊడి పడుతున్నాయని, గతంలో వాటర్ ట్యాంక్ పెచ్చులు మీద పడి, కాలనీవాసులు గాయాల పాలైన సంఘటనలు సైతం కలవని, ప్రమాదకరంగా ఉన్న వాటర్ ట్యాంక్ తొలగించేందుకు సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. వాటర్ ట్యాంక్ చుట్టుపక్కల కొంతమంది బీదవారు ఇల్లు నిర్మించుకొని, చాలా



సంవత్సరాలుగా జీవిస్తున్నారని, వారిలో ఎటువంటి ఆధారం లేని వారు సైతం కలరని, వాటర్ ట్యాంక్ తొలగిస్తే, వారి



నివాసాలు దెబ్బతినే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా వాటర్ ట్యాంక్ కూలిపోతే పెద్ద ఎత్తున ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కలుగుతుందన్నారు. సింగరేణి యాజ మాన్యం, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి, ఎటువంటి అనర్థం జరగకముందే, వాటర్ ట్యాంక్ తొలగిం చడంతోపాటు వాటర్ ట్యాంక్ తొలగించడంతో నష్టపోయే బీదవారికి న్యాయం చేయాలని కోరారు. సమస్యపై స్పందిం చిన ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ వాటర్ ట్యాంక్ ను సందర్శించడం జరిగిందని, ఈ విషయాన్ని సింగరేణి డైరెక్టర్ దృష్టికి సైతం తీసుకు వెళ్లినట్లు తెలిపారు. వీలైన త్వరగా వాటర్ ట్యాంక్ తొలగించేందుకు చర్యలు చేపడతామని తెలుపుతూ, వెంటనే వాటర్ ట్యాంక్ తొలగింపునకు కావాల్సిన చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక సింగరేణి మందమర్రి ఏరియా జిఎం ఏ మనోహర్ కు, ఇతర ప్రభుత్వ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, రిపోర్టర్లు మహ్మద్ ఖాసీం, జాడ క్రాంతి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంకష్ట హర గణపతి క్షేత్రంలో శ్రీ రామ చంద్రుని రథయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు పశ్చిమ హౌసింగ్ బోర్డు కాలనీలో శ్రీ సంకష్టహర మహా గణపతి క్షేత్రంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి రథయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, వార్డు కౌన్సిలర్ కృష్ణమోహన్ హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మంచి రవి ఇంట్లో గల సీతారామ చంద్రస్వామి ఆంజనేయ స్వామి వారికి పూజలు నిర్వహించి నెత్తిన పెట్టుకొని అక్కడినుండి రథం వరకు తీసుకువచ్చి రతంలో పెట్టి జెండా ఊపి ఎమ్మెల్యే ర్యాలీని ప్రారంభించారు.



సంకష్టహర మహా క్షేత్రం నుండి నిజాంసాగర్ చౌరస్తా వరకు ర్యాలీగా డప్పు వాయిద్యాలు ఆటలతో, పాటలతో టపాకాయలు కాల్చుతూ వెళ్లి మళ్లీ శ్రీసంకష్టహర మహా గణపతి క్షేత్రానికి తిరిగి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచి రవి, కార్యదర్శి రవీందర్ గౌడ్ , కోశాధికారి సుతారి అంజయ్య, ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, సభ్యులు విశ్వనాథం, లింగం, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకులకు మాతృవియోగం

టైమ్స్ ఆఫ్ వార్త - చండ్రుగొండ

చండ్రుగొండ మండలం గానుగపాడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ రైతు సమన్వయ సమితి గ్రామ శాఖ అధ్యక్షుడు ద్రోణవల్లి చలపతిరావు తల్లి ద్రోణవల్లి శిఖామణి(98) సోమవారం తుది శ్వాస విడిచారు. శిఖామని భర్త ద్రోణవల్లి ముక్తేశ్వరరావు కొత్తగూడెం సొసైటీ చైర్మన్ గా ప్రజలకు సేవ అందించారు. వీరి కుటుంబం పూర్తిగా కాంగ్రెస్‌లో ఉంటూ ప్రజలకు సేవలు అందించారు. పలువురు మండల కాంగ్రెస్ నాయకులు ఆమెకు సంతాపం ప్రకటించారు.

# మాదిగల మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఆది జాంబవ జాగృతి సేన ఆధ్వర్యంలో జనవరి 28న పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించూ మాదిగల మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు శనిగారపు కుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని సింగరేణి పాఠశాల నిర్వహించిన ఉన్నత పాఠశాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని 24 వార్డ్ లకు చెందిన మాదిగ కుటుంబాలను ఐక్యం చేసేందుకు సమ్మేళాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మాదిగల ఐక్యత, అభివృద్ధే నినాదంగా సంఘం ముందుకెళుతుందన్నారు. పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్న సమ్మేళనానికి యువకులు, మహిళలు, మాదిగ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని, కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తుంగపిండి శంకర్, జూపాక సంపత్, వాసాల సంపత్, కొలుగూరి విజయకుమార్, నెరువట్ల రాజలింగు, ఉప్పులేటి నరేష్, గొల్లపల్లి ఓదెలు, మిట్టపల్లి బాబు, ముల్కల్ల రాజేంద్రప్రసాద్, దాసరి ఎల్లారం, రామంచ కుమార్, వేల్పుల రవీందర్, సిహెచ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 24న డిజిపిఏ జిల్లా కమిటీ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా కమిటీని జనవరి 24న ఎన్నుకోవడం జరుగుతుందని అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల ఇంచార్జ్ ఉప్పులేటి నరేష్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనవరి 24న జిల్లాలోని మందమర్రి పట్టణంలో కల సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో అసోసియేషన్ సమావేశం నిర్వహించి, సమావేశంలో జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకుల లలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు అసోసియేషన్ లో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. కాగా ఈ ఎన్నికలకు పరిశీలకులుగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ (ప్రభు), రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్ దార మధు లు హాజరవుతున్నారని, జిల్లావ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశంలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు.

# అంగన్వాడీ ఉద్యోగుల బదిలీల్లో అవకతవకలు లేకుండా చూడాలి

## ఉద్యోగుల బదిలీలు, ప్రమోషన్లు పారదర్శకంగా చేపట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ కు ప్రజావాణిలో ఫిర్యాదు

## సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



అంగన్వాడీ ఉద్యోగుల బదిలీల్లో అవకతవకలు లేకుండా చూడాలని, ఉద్యోగుల బదిలీలు, ప్రమోషన్లు పారదర్శకంగా చేపట్టాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయు) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలో ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడి ఉద్యోగుల బదిలీలు, ప్రమోషన్ల దరఖాస్తుల ప్రక్రియను జిల్లా అధికారులు గత సంవత్సరం జులై నెలలో ప్రారంభం చేయడం జరిగిందని, నెలలు గడుస్తున్న అధికారులు మాత్రం బదిలీలా ప్రక్రియను ఇంకా పూర్తి చేయలేదని అన్నారు. అదేవిదంగా కొంతమంది వ్యక్తులు బదిలీలా విషయంలో అధికారులను ప్రలోబాలకు గురిచేసి, వారికి అనుకూలమైనా వారికి సులభంగా బాధిలీలు చేసుకునే అవకాశలు ఉన్నాయని తెలిపారు. అదేవిదంగా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు, వారి అర్హతలను వారి కార్యాలయంలోని నోటీస్ బోర్డు పై చేర్చాలని, ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన ఉద్యోగులకు న్యాయం చేసే విదంగా జిల్లా కలెక్టర్, జిల్లా డిడబ్ల్యూఓ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

# అంతా..రామమయం..!

## మేగ్యా తండా గ్రామంలో ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతలు...!



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట ఈరోజున ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్య లో జరగనుంది. ఈ నేపథ్యంలో అక్కడి నుంచి వచ్చిన అక్షింతలను మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం మెగ్యా తండా గ్రామంలో హిందూ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా వెళ్లి అయోధ్య రాముడి అక్షంతలను. ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ప్రచార పరిషత్ కమిటీ సభ్యులు భాదావత్ సురేష్,వీరన్న,శివాజీ, గుగులోత్ నరేష్,భూక్యా చిరంజీవి, మరియూ రెడ్డి,శంకర్,బాసు,మల్సూర్,రఘు,సురేష్, మరియూ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని హిందుత్వ వాదాన్ని చాటి చెప్పారు.

# డోర్నకల్ ఎమ్మెల్యే బడిబాట..షురూ..!!



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

భవిష్యత్ తరాలు బాగుండాలంటే, బడి బాగుండాలనేది ఆయన విధానం..అందుకే నియోజకవర్గంలో విద్యారంగానికి చికిత్స ప్రారంబించిన ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్.మరిపెడ మండలంలోని సీతరాంపురం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్..నేరుగా వెళ్ళి సమస్యల పరిశీలన చేశారు.అనంతరం విద్యార్థులతో కలిసిపోయి మాట..ముచ్చట..చేసి విద్యాబోదన, అబ్యాసన పై ఆరా..తీశారు.సమస్యలు పరిష్కరించే బాద్యత నాది అని భాధ్యత తీసుకున్నారు. గొప్పగా చదువు నేర్పే బాద్యత మాత్రం మీదే అంటూ ఉపాద్యాయులకు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ సూచనలు చేశారు.నిన్న వస్తానని చెప్పాడు..! నేడు పాఠశాలకు రానేవచ్చాడు.ఇది ఇలాగే కొనసాగితే నియోజిక వర్గంలో విద్యార్థుల భవిష్యత్ కి బంగారు బాటలు పడినట్లే నని పలువురు అభిప్రాయ పడుతున్నారు.ఇక మీదట నిరంతరం పాఠశాలల సందర్శన ఉంటుందనీ ఆయన అన్నారు.

# ప్రపంచానికే దిక్సూచి అయోధ్య రామాలయం



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

అయోధ్యలోని రామాలయం యావత్ ప్రపంచానికే దిక్సూచి అని పట్టణంలోని బాలాజీ స్వీట్ హౌస్ అధినేత అరసవల్లి బాలాజీ తెలిపారు. అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్వీట్ హౌస్ లో సీతారాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రత్యేకంగా చేసిన స్వీట్లు, పూలు, పండ్లు నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అయోధ్యలో రామాలయ విగ్రహ ప్రతిష్టాపన జరగడం గొప్ప విషయమని, రాముని పూజించడం వల్ల కుటుంబంలో సుఖశాంతులు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

# ఆంజనేయ స్వామి విగ్రహానికి భారీ వడమాల



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలో హిందువులు పట్టణ ప్రజలు భక్తి ప్రపత్తులతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో శోభయాత్ర నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణంలోని వెంకటేశ్వర దేవస్థాన ప్రాంగణంలోని భారీ ఆంజనేయస్వామి విగ్రహానికి పలువురు భక్తులు ఆంజనేయ స్వామికి అత్యంత ప్రీతికరమైన 501 వడలతో వారి వడమాలను వేసి, తమ భక్తీని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట నిర్వహించడం చరిత్రలో విశిష్టమైన రోజుగా మిగిలిపోతుందని,పతి ఒక్కరు దీనిని పండుగల జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.భారీ క్రేన్ సహాయంతో వడమాలను స్వామివారి మెడలో అలంకరించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, ఎంఎస్ సాయికుమార్, ఎన్ సోము, ఎంఎస్ శ్యామ్ కుమార్, డాక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా విశేష పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట





రాజంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో అయోధ్యలో సోమవారం శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా వివిధ గ్రామాల్లో పలు దేవాలయాల్లో విశేష పూజలు అందుకున్నారు. రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామంలో అయోధ్య శ్రీ బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో సోమవారం శ్రీ హనుమాన్ దేవాలయంలో విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాజంపేట మండల కేంద్రంలో డా. సిద్దిరాములు జండా ఊపి ర్యాలీ ప్రారంభం చేశారు. యువకులు ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి శ్రీరామ నామ స్మరణ చేస్తూ గ్రామంలో యువకులు ప్రధాన వీధుల గుండా శ్రీ రాముని ఊరేగించారు.

# అయోధ్యలో కొలువుదీరిన బాల రాముడు..

## అల్విన్ కాలనీ శ్రీ సీతారాము ల వారి ఆలయంలో ప్రత్యేక పూజలు

## నిర్వహించిన జగదీశ్వర్ గౌడ్..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కోట్లాది భారతీయ ప్రజల నిరీక్షణకు తెరదించుతూ అయోధ్యలో అపురూప రామ మందిరం ఆవిష్కృతమైన సందర్భంగా,జయజయ ధ్వానాల మధ్య బాల రాముడు ఆలయంలో కొలువు దీరినా అపురూప ఘట్టాన్ని అభిజిత్ లగ్నంలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమన్ని పురస్కరిం చుకుని హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ప్రకాష్ నగర్ అల్విన్ కాలనీ శ్రీ సీతారాము ల వారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్..ఈ కార్యక్రమంలో నల్ల సంజీవ రెడ్డి,కృష్ణ ముదిరాజ్,మనెపల్లి సాంబ శివరావు,రమేష్ గౌడ్,సంగారెడ్డి,బెనిర్జీ,పవన్ గౌడ్,శ్రీనివాస్, పరమేష్, మల్లేష్, వెంగల్ రెడ్డి, చారి, బాలరాజు గౌడ్, రమణ రెడ్డి, శ్రీను, సూదమై, కృష్ణ రెడ్డి, దామోదర్ రెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
23-01-2024
6

# విద్యుత్ ఘాతంతో దగ్ధమైన సెలూన్

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:







పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గల అలెక్స్ హెయిర్ స్టైల్ సెలూన్ దుకాణం విద్యుత్ ఘాతుకానికి లోనై పూర్తిగా అగ్నికి ఆహుతయింది. సోమవారం సాయంత్రం దుకాణంలో విద్యుత్ కనెక్షన్ నుండి ఒక్కే సారి మంటలు ఎగిసిపడి, క్షణంలోనే మంటలు పూర్తిగా దుకాణంలో వ్యాపించడంతో షాపులోని విలువైన ఫర్నిచర్, సామాగ్రి అగ్నికి ఆహుతాయాయి. అట్టి సమయంలో దుకాణంలో ఎవరు లేకపోవడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. కాగా సుమారు పది లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు షాప్ యజమాని జంపాల సుధాకర్ తెలిపారు. సెలూన్ షాపును ప్రారంభించి, రెండు సంవత్సరాలు మాత్రమే కావస్తుందని, పది లక్షల అప్పుచేసి షాపును నిర్వహిస్తున్నట్లు సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదానికి లోనై షాప్ పూర్తిగా దగ్ధం కావడంతో తన జీవనాధారం పూర్తిగా కోల్పోయానని కన్నీటి పర్వతం అయ్యాడు. విలువైన సామాగ్రి అగ్నికి ఆహుతి కావడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నానని, తనకు సరైన సహాయం అందించాలని కోరారు. బెల్లంపల్లి అగ్నిమాపక శాఖకు చెందిన ఎస్ఎఫ్ఓ డి అనిల్ కుమార్, ఎల్ఎఫ్ బి రవికుమార్, ఎఫ్ఎం ఎస్ నారాయణ, డిపిఓ జే శ్రీనివాస్ లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని, మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మార్కెట్ ప్రాంతం కావడం చుట్టూ దుకాణ సముదాయాలు ఉండటంతో మంటలు మరింత వ్యాపించి ఉంటే పెను ప్రమాదం సంభవించేది. గతంలో సైతం మార్కెట్ ప్రాంతంలో పెద్ద అగ్ని ప్రమాదాలు జరిగి, భారీ స్థాయిలో ఆస్తి నష్టం జరిగిన సంఘటనలు సైతం కలవు. ఆ సమయంలో పట్టణ, మండల ప్రజలకు అందుబాటులో ఉండేలా స్థానికంగా ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన ప్రజాప్రతినిధుల హామీలు నేటికీ హామీ గానే మిగిలిపోయింది. స్థానికంగా ఫైర్ స్టేషన్ ఉండి ఉంటే ఆస్తి నష్టం తక్కువగా జరిగే అవకాశం ఉండేది. మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్లుగా ప్రజల నుండి డిమాండ్ ఉన్నప్పటికీ అది నేటికీ నెరవేరలేదు. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ లు, దుకాణాలు ఏర్పడటం జరుగుతుంది. దీంతో సరైన ఫైర్ సేఫ్టీ లేకపోవడంతో తరచూ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇప్పటికైనా అగ్నిమాపక శాఖ దుకాణ సముదాలను పరిశీలించి, సరైన ఫైర్ సేఫ్టీ ఉండేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా స్థానికంగా ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...!

ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసన సభ్యులు జాటోత్ రాంచంద్రునాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మరిపెడ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పి ఆర్ టి యుటిఎస్ 2024 సంవత్సర డైరీని ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ శాసన సభ్యులు జాటోత్ రాంచంద్రునాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్టీయు రాజీలేని పోరాటం చేస్తుందని, ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారంలో నా వంతు పాత్ర పోషిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్, సంఘ బాధ్యులు రాంమోహన్, శంకర్, వెంకన్న, ప్రేమ్ సాగర్, సురేష్, బాబురావు, విజయలక్ష్మి, మేరీశీలతదితరులు పాల్గొన్నారు.

## నేటితో హిందువుల చిరకాల స్వప్నం నెరవేరింది

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



దశాబ్దాల కాలంగా హిందువులు కళ్ళల్లో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్న చిరకాల స్వప్నం నేటితో నెరవేరిందని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. అయోధ్యలో భవ్యమైన మందిరం లో శ్రీ బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి హయత్ నగర్ పాత హనుమాన్ దేవాలయం లో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేయించి గ్రామ వాసులతో కలసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా బాలరాముని ప్రాణప్రతిష్ట మహోత్సవాన్ని వీక్షించారు. అనంతరం రాముల వారి ప్రాణప్రతిష్ట సందర్భంగా డివిజన్ లోని ఉగాది కాంప్లెక్స్, వసంత్ నగర్, ముదిరాజ్ కాలనీ, రాఘవేంద్ర కాలనీ, కమల నగర్ తో పాటు పలు కాలనీలో ఆలయాల వద్ద ఏర్పాటు చేసినా అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవం లో పాల్గొన్నారు. ఐదు సంవత్సరాల హిందువుల కల నెరవేరిన సందర్భంగా వారికి చాలా సంతోషంగా ఉందని కళ్లెం తెలియజేయడం జరిగింది.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన చిలుక

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి సోమవారం ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన హర్కరా వేణుగోపాల్ రావు, మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ సభ్యులుగా నియమితులైన బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనను చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. దావోస్ లో జరిగిన ప్రపంచ ఆర్థిక పెట్టుబడుల సదస్సు లో మన సీఎం రేవంత్ రెడ్డి 40 వేల కోట్ల కు పైగా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం జరిగిందన్నారు. గత పాలకులు చేసిన వేల కోట్ల అవినీతిని కప్పిపుచ్చడం కోసం బిఆర్ఎస్ నాయకులు పిచ్చి పట్టినట్లు గా మాట్లాడుతున్నారని, అవినీతి భూ దోపిడీ చేసిన కేటీఆర్ హరీష్ రావు రేవంత్ రెడ్డి ని విమర్శిస్తే ప్రజలు వచ్చే పార్లమెంట్ ఎన్నికల లో మరొకసారి బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల లో 12 సీట్లకు పైగా కాంగ్రెస్ గెలువబోతుందనీ రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రజలు విశ్వసిస్తున్నారు. బిజెపి మరియు టిఆర్ఎస్ రెండు ఒకటే దోచుకోవడం.. దాచుకోవడం వారికి అలవాటు రాహుల్ గాంధీ చేస్తున్న న్యాయ యాత్ర ని చూసి బిజెపి నాయకుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయన్నారు.

## మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



నాగారం మండల కేంద్రంలో కొవ్వొత్తుల తో ర్యాలీ తీసిన అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత నాయకులు రాహుల్ గాంధీలి భారత్ జోడో న్యాయ యాత్ర చేస్తున్న సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందన తో బెంబేలెత్తిపోయిన బీజేపీ గుండాలు అస్సాం లోని సోనిత్ పూర్ జిల్లాలో దాడికి పాల్పడ్డారు. బీజేపీ కార్యకర్తలు గుండాలు చేసిన దాడిని సభ్య సమాజం తీవ్రంగా ఖండిచాలి. రాహుల్ గాంధీ పైన జరిగిన దాడి ప్రజాస్వామ్యంపైన జరిగిన దాడి, అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య యాదవ్ మండల నాయకులు నాతి వీరమల్లు మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సైదులు, ముకుంద రెడ్డి, సోషల్ మీడియా కొలిపాక సాయికుమార్, షేక్ వలి, భయం వెంకన్న, అక్బర్ పాషా, కన్నెబోయిన అంజయ్య, మహేష్, బన్నీ లింగమల్లు ,మధు, తదితరులు పాల్గొని నిరసన తెలియజేయడం జరిగింది.

## అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

పాల్గొన్న ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





ప్రపంచమంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ఆలయా కమిటి ఆధ్వర్యంలో ఖిల్లా శ్రీ రఘునాథ ఆలయంలో సీతా రాములోరికి అభిషేకం, అర్చన, హెూమం నిర్వహించారు. అనంతరం కన్నుల పండుగగా సీత - రాముల కళ్యాణం ఘనంగా జరిపించారు. ఇందులో భాగంగా అయోధ్యలో జరుగుతున్న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని లైవ్‌లో భక్తులతో కలిసి విక్షించారు. ప్రపంచం అంత రామ నామ జపం చేస్తుందని, హిందూ బంధువులు అందరు మన దేశమే కాకుండా ప్రపంచ దేశాలు అన్ని ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 500 ఏళ్లనాటి హిందువుల కల నేటితో సాకారం అయిందన్నారు. రాబోయే రోజుల్లో కని వినని రీతిలో ప్రపంచంలోనే మహా పుణ్యక్షేత్రం కాబోతుందని, సమస్త మానవాళికి రాముని జీవితం ఆదర్శం అని, ఆ మహా పుణ్య కార్యాన్ని మనం చూడటం మన పూర్వ జన్మ సుకృతం అన్నారు. ఎంతో పుణ్యం చేసుకుంటేనే మనకు ఈ అవకాశం లభించిందని, అయోధ్య రాములోరి కోసం ఎంతో మంది ప్రాణత్యాగాల ఫలితం నేడు ఫలించిందన్నారు. వారి ఆత్మలకు నేటితో శాంతి చేకూరిందని, ఈ సందర్భంగా ఇందూరు నుంచి అప్పటి కర సేవలో పాల్గొన్న కొందరిని ఆర్ఎస్ఎస్ ఇందూర్ విభాగ్ ప్రచారక్ శివాఖర్ జీ తో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో అయోధ్య రాముని ప్రాణప్రతిష్ఠ వీక్షణం...

ఇంటింటా పండగ వాతావరణం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి







అయోధ్యలో శ్రీ రాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎడపల్లి మండలంలో పలు గ్రామాల్లో అలయాలవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లోని భక్తులు అయోధ్యలో శ్రీ రాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా లైవ్ లో చూసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కొన్ని గ్రామాల్లో ఎల్ఈడి టీవీలు ఏర్పాటు చేయగా, పలు గ్రామాల్లో ప్రొజెక్టర్ ద్వారా లైవ్ ను వీక్షించారు. రాముని చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు చేపట్టారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏఆర్పీ క్యాంప్, పోచారం, జైతపూర్ గ్రామంలోని శ్రీ సీతారాముల ఆలయంను ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. గ్రామంలోని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన, ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం అయోధ్య వెళ్లివచ్చిన వేదపండితులను శాలువలతో, పూలమాలలతో సత్కరించారు. అలాగే జానకంపేట్ గ్రామంలో గ్రామ యువకులు హనుమాన్ ఆలయాల వద్ద ప్రత్యేక భజనలు, పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన చిన్నారులు శ్రీ సీతారాముల వేషధారణలతో విశేషంగా ఆకట్టుకున్నారు. అలాగే నిజామాబాద్ కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ వద్ద గల శ్రీ కోదండరామాలయంలో శ్రీ సీతారామలక్ష్మణ, హనుమాన్ ఉత్సవ విగ్రహాలకు భక్తులు పెద్ద ఎత్తున అభిషేకాలు నిర్వహించారు. ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో సాయంత్రం ఉత్సవ విగ్రహాలను ఊరేగించి పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం కాగడాలతో గ్రామంలో పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ఎంపీపీ, జడ్పీ వైస్ చైర్మన్, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామయువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిస్తాం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



కందుకూరు మండల పరిధిలోని అన్నోజిగూడ గ్రామంలో 30 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ పల్లె ప్రగతి ద్వారా గ్రామాలకు ప్రతి నెల నిధులుపల్లెల్లో సకల సౌకర్యాలు కల్పించడం జరిగిందని, నియోజకవర్గములో 20 గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. పల్లె ప్రగతి ద్వారా మీ హయాంలో జరిగిన అభివృద్ధి తరతరాలకు గుర్తుండిపోతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పల్లె ప్రగతి ద్వారా సత్ఫలితాలు ఎంపీటీసీలు, సర్పంచ్లు, పాలకవర్గాల, అధికారుల కృషి ఎంతో అభినందనీయమని, పల్లె ప్రగతితో స్వచ్ఛ గ్రామాలుగా మన పల్లెలు రూపాంతరం చెందుతున్నాయన్నారు. నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు, డంపింగ్ యార్డులు, వైకుంఠ దామలు, పల్లె ప్రకృతి వనాలు, ట్రాలీలు, ట్యాంకర్లు, పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు జరిగాయని, ఎవరి ఆలోచనలో లేని రైతు బంధును ప్రవేశపెట్టిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా రైతులకు రైతు బంధును అందించాలనీ ఆమె అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లాల ద్వారా నీరు అందించాం పెరిగే అవసరాలకు అనుగుణంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలలో ప్రభుత్వానికి సహకరిస్తామని, ప్రజలవద్దకు పరిపాలనలో భాగంగా నూతన కలెక్టర్ కార్యాలయాల ఏర్పాటు. గతంలో నగరంలో ఉండే కలెక్టర్ కార్యాలయం ఇపుడు మన నియోజకవర్గానికి సమీపంలో ఏర్పాటు చేశామన్నారు.

## శ్రీరామ నామ స్మరణతో మారుమ్రోగిన పట్టణం



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలో వాడవాడలా శ్రీరామ నామ స్మరణతో మారుమ్రోగింది. బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం నుండి పట్టణంలోని వైష్ణవ దేవాలయాలు, ఆంజనేయస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. బాల రాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా మహిళలు తమ వాకిలి ముందు జై శ్రీరామ్ ముగ్గులు వేసి తమ భక్తిని చాటుకున్నారు. బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పట్టణంలోని పాల చెట్టు నుండి పట్టణ పురవీధుల గుండా సుమారు 500 ద్విచక్ర వాహనాలతో పాతబస్టాండ్ నుండి మరల మార్కెట్ లోని వెంకటేశ్వర దేవస్థానం వరకు భారీ వాహన ర్యాలీ, శోభయాత్ర ను నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని కోరేగట్టు అభయాంజనేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో సైతం భారీ వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాలచెట్టు పంచముఖి వీరాంజనేయ స్వామి దేవాలయం, రామాలయం పలు దేవాలయలలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. అయోధ్యలో నిర్వహిస్తున్న బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని వివిధ దేవాలయాల్లో ప్రత్యేక తెరలు ఏర్పాటు చేసి, బాలరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం నిర్వహించగా, పెద్ద ఎత్తున భక్తులు ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి దంపతులు పట్టణంలో పలు ఆలయాలను సందర్శించి, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సాయంకాలం పట్టణంలోని పలు దేవాలయాలలో, అదేవిధంగా హిందువులు తమ వాకిలి ముందు దీపాలు వెలిగించి, అయోధ్యలో బాలరామ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని, హర్షం వ్యక్తం చేస్తూ, దీపాలు వెలిగించి, దీపావళి పండుగను జరుపుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ పోలీస్ యంత్రాంగం భారీ బందోబస్తు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
23-01-2024


# రిపబ్లిక్ డే కప్ క్రికెట్ విజేత హరిద్ర జట్టు కైవసం

**పోరాడి ఓడిన గంగ జట్టుకు**

**రన్నరప్ ట్రోఫీ**

**నిర్ణీత 12 ఓవర్లలో సమఉజ్జీలుగా ఇరుజట్లు**

**సూపర్ సిక్స్ లో అద్భుతంగా ఆడి జట్టును గెలిపించిన శ్రీనివాస్ రెడ్డి**







టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రిపబ్లిక్ డే కప్ క్రికెట్ ఛాంపియన్షిప్ ట్రోఫీని హరిద్రా జట్టు కైవసం చేసుకుంది. పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన ఫైనల్ మ్యాచ్లో గంగా, హరిద్ర జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన హరిద్రా జట్టు నిర్నిత 12వ వార్లలో రెండు వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ బరిలోకి దిగిన గంగ జట్టు ఆధ్యాంతం పోరాడింది. నిర్ణీత ఓవర్లలోని చివరి బంతి వరకు బరిలో నిలిచి 8 వికెట్లను కోల్పోయి ప్రత్యర్థులు ఇచ్చిన లక్ష్యానికి సమానంగా పరుగులు చేసింది. దీంతో మ్యాచ్ డ్రా గా ముగియడంతో సమఉజ్జీలుగా నిలిచారు. అయితే టోర్నీ నియమ నిబంధనల ప్రకారం మరో ఓవర్ కేటాయించి సూపర్ ఓవర్ గా ఆడించారు. ఈ సూపర్ ఓవర్ లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన గంగా జట్టు బ్యాట్స్మెన్ అజ్మత్ ల జోడి నిర్ణీత ఒక ఓవర్ (6 బంతులు) లో 11 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. అనంతరం ఈ 11 పరుగుల లక్ష్యాన్ని చేదించేందుకు బరిలోకి దిగిన హరిద్ర జట్టు ఓపెనర్లు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ తమదైన శైలిలో ప్రతిభను ప్రదర్శించారు. గంగ జట్టు బౌలర్ అజ్మత్ ఖాన్ వేసిన బంతులను హరిద్ర జట్టు బ్యాట్స్మెన్ శ్రీనివాసరెడ్డి విజృంభించి దూకుడుగా ఆడుతూ బౌండరీలకు తరలించి పరుగుల వర్షాన్ని కురిపించాడు. ఇందులో మొదటి బంతిలో రెండు పరుగులు చేసి సురక్షితంగా మళ్లీ బ్యాటింగ్ క్రీస్ లో ఉన్న శ్రీనివాస్ రెడ్డి రెండవ బంతిని నేరుగా బౌండరీ బయటకి తరలించి సిక్సర్ తో ఆరు పరుగులు సాధించాడు. మూడవ బంతి డాట్ బాల్ గా ఏమి పరుగులు చేయలేక పోయారు. అప్పటికే విజయ లక్ష్యానికి మరో 4 పరుగుల లక్ష్యం ఉండగా అజ్మత్ వేసిన నాలుగో బంతిని శ్రీనివాసరెడ్డి బ్యాటింగ్ నైపుణ్యతను ప్రదర్శించి నేరుగా బౌండరీకి తరలించారు. దీంతో మరో రెండు బంతులు మిగిలి ఉండగానే 11 పరుగుల విజయ లక్ష్యాన్ని చేదించి ఘన విజయం సాధించారు. దీంతో హరిద్ర జట్టు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ మ్యాచ్ కు షారుక్ ఖాన్, దినేష్ ఎంపైర్లుగా, అరుణ్, రాజు స్కోరర్ గా వ్యవహరించారు. టోర్నీ నిర్వాహకులు జెట్టి గోవిందరాజు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కోట్లాది మంది భారతీయుల నమ్మకానికి ప్రతీక అయోధ్య

**గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు- జీవిఆర్**

**రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన జీవిఆర్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



అయోధ్య బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ తో కలిసి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు జీవీఆర్ నియోజకవర్గం లోని మోతినగర్, జింకలవాడ, ఫేతేనగర్, ప్రభాకర్ రెడ్డి నగర్ లలో రాములవారి ఆలయాలలో ప్రత్యేక పూజలో అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది....

## కేపిహెచ్బి కాలనీలో అనిక్ సెలూన్ స్టూడియో ను ప్రారంభించిన బండి రమేష్...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్ బి కాలనీ ఫేజ్ 1, రోడ్ నెంబర్ 2, ధనలక్ష్మి సెంటర్ నందు రామ్ దీప్ గ్రూప్ అధినేత వడ్డేంపూడి శివరామకృష్ణ, సందీప్ నూతనంగా ఏర్పాటు చేసిన అనిక్ సెలూన్ ని సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరికీ అందుబాటు ధరల్లో ఎన్నో రకాల మోడల్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యువతి యువకులకు పలు రకాల మోడల్స్ అందించడమే ధ్యేయమని చెప్పారు. అంతేకాకుండా ఇక్కడ టాటూస్ ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా సెలూన్ నిర్వాహకులు వడ్డేంపూడి శివరామకృష్ణ సందీప్ బాలకృష్ణ శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అట్లూరి దీపక్, కొరపాటి కిషోర్, మొద్రంపూడి రామకృష్ణ, కాకాని క్రాంతి, మోహన్, తదితరులు స్నేహితులు బంధువులు పాల్గొన్నారు.

## కిరాణా అసోసియేషన్ ఆధ్వర్యంలో రామాలయంలో అన్నదాన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - శంకరపల్లి



అయోధ్యలో శ్రీ బాలా రాముని (రామ్ లల్లా ) ప్రాణప్రతిష్ట మహోత్సవ సందర్భంగ శంకంపల్లి రామాలయం ప్రాంగణంలో కిరాణా మర్చంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షులు గుండా చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ .నరేష్ కుమార్, సెక్రటరీ దారంవెంకటేశం, , ట్రెజరరీ మిర్యాల నాగరాజు,,గారపాటి రాజు, గార్లవాడి వినోద్,దారం సురేష్,డి నారాయణమూర్తి,జి రాజు మరియు శంకర్ పల్లి కిరాణా మర్చంట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఐదు శతాబ్దాల స్వప్నం సాకారం..

**ప్రజలకు అసలైన పాలకుడు రాముడు: వడ్డేపల్లి రాజేశ్వర్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

రాములోరి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ఫతే నగర్ డివిజన్ లోని పైప్ లైన్ రోడ్ లో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో, శివాలయం రోడ్ లోని హర్ట్స్ వద్ద, జింకల్ వాడ పంచముఖి హనుమాన్ దేవాలయం వారు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామయ్య వచ్చేశాడని, దాదాపు 500 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత తాను పుట్టిన నేలకే తిరిగి వచ్చాడని బుడిబుడి అడుగులు వేసుకుంటూ, ఐదేళ్ల వయసున్న బాల రాముడిలా అయోధ్య మందిరానికి తిరిగివచ్చాడని అన్నారు. 'రామా' అని భక్తితో పిలిచే కోట్లాది హిందువుల కోసం చేతిలో విల్లుతో, మోహంపై చిరునవ్వుతో పసిబాలుడి లా దర్శనం ఇస్తున్నారని అన్నారు. ప్రజలకు అసలైన పాలకుడిగా.. మాట ఇచ్చి తప్పని స్నేహితుడిగా రాముడు ఒక సంపూర్ణ రూపం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ పూజారులు పాల్గొన్నారు...



## ఉత్తునూర్ లో శ్రీరామ ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలు





టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని ఉత్తూనూరు గ్రామంలో సోమవారం శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయాలను శుద్ధి చేసి రంగురంగుల పూలతో డెకరేషన్ చేసి సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికారు. ప్రధాన వీధుల గుండా డప్పు వాయిద్యాల మధ్య ఊరేగించారు .గ్రామంలో జై శ్రీరామ్, జై శ్రీరామ్ శ్రీరామ నామస్మరణతో ప్రధాన వీధులన్నీ మార్మోగాయి. ఇండ్లపై శ్రీరాముని జెండాలు కట్టి హిందుత్వాన్ని చాటిచెప్పారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 500 ఏళ్ల కల సకారం అవుతున్న వేళ అయోధ్యలోని శ్రీ రామనామ జన్మభూమిలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం చారిత్రక ఘట్టాన్ని తిలగించి పులకించిపోయారు. ఈ కార్యక్రమంలో వీ డి సి సభ్యులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి

సోమవారం ఐ.డి ఓ.సి లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సవ్ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. డోర్నకల్ పట్టణానికి చెందిన మాదా లావణ్య పట్టణ శివారు బంకట్ సింగ్ తండా , టంకుతండా నందు గల వ్యవసాయ భూమికి సీతారామ ప్రాజెక్టు కింద భూమి తీసుకోగా నష్ట పరిహారం చెల్లించారని కానీ అట్టి భూమి నివాస గృహాలకు దగ్గరలో ఉన్నందున వ్యవసాయ భూమిని నాలా చేసి ఉన్నానని కావున అట్టినా నష్ట పోయిన భూమికి గజాల చొప్పున నష్టపరిహారము చెల్లించాలని కోరారు. కేసముద్రం మండలం కోరుకొండపల్లి, మహమూద్ పట్నం గ్రామాలకు చెందిన రైతులు వారసత్వంగా సంక్రమించినటువంటి తమ భూములనుండి నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హై వే వెళుతున్నందున అట్టి భూమికి ప్రభుత్వం వారు ఇచ్చే నష్ట పరిహారం తక్కువగా చెల్లిస్తున్నారని తగిన నష్ట పరిహారాన్ని ఇప్పించి భూమి కోల్పోయిన మాకు అంతే భూమిని వేరే చోట ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. తొర్రూరు మండలం హరిపిరాల గ్రామం భీము తండా కు చెందిన జాటోత్ గోపాల్ తన అన్న అతని కొడుకులు కలిసి తన భూమిలోని హద్దు రాళ్లను తీసి ఇబ్బందులకు గురిచేస్తోన్నారని సమస్య పరిష్కరించి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో (82) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జడ్పీ సీ ఈఓ రమాదేవి, డి.ఆర్.డి.ఏ పి.డి సన్యాసయ్య, జిల్లా అధికారులు, తహశీల్దార్ లు, మండల అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

## రామ నామంతో మారుమోగిన శంకర్ పల్లీ

టైమ్స్ ఆఫ్ వార్త - శంకరపల్లి



అయోధ్య రామ జన్మభూమిలో "రామ మందిరంలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట" కార్యక్రమం సందర్భంగా శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధి రైల్వే స్టేషన్ సమీపానగల శ్రీరామ మందిరంలో సోమవారం శ్రీ సీత రాముడికి ప్రత్యేక పూజలు చేశారు. 500 సంవత్సరాల హిందువుల కల నెరవేరింది. గంజిలో ఉన్న విఠలేశ్వరస్వామి ఆలయంలో పెద్ద ఎత్తున రాములోరి కార్యక్రమాలు జరిగాయి. ఉదయం నుండిమధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రత్యేక ఊరేగింపులు, భజన కార్యక్రమాలు, అభిషేకాలు, శ్రీరామ పూజిత అక్షింతలచే ఆశీర్వచనాలు ఆలయ పురోహితులు రాజేశ్వరి జోషి ఆధ్వర్యంలో జరిగాయి. శ్రీరామ క్షేత్ర తీర్థ ట్రస్ట్ మండల శాఖ నాయకులు, కార్యకర్తలు రామ మందిర ఆవరణలో ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేశారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగింపుగా ర్యాలీగా తీసుకువెళ్లారు. శ్రీరాముడిపై యావత్ భారతావనికి ఉన్న భక్తిని ప్రజలు చాటుకున్నారు. ప్రధాన చౌరస్తాలో కాషాయ జెండాను ఎగరవేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలంతా ఆధ్యాత్మిక చింతనతోపాటు శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రత్యేక ఆసక్తిని కనబరిచారు. పట్టణంలోని ప్రధాన రోడ్లు, కాలనీ రోడ్లన్నీ కాషాయ జెండాలతో నిండిపోయాయి. సుమారు 6000 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆనాటి కర సేవకులకు స్వామి వారి చిత్ర పటాన్ని బహుకరించి శాలువాతో సన్మానం చేశారు. సాయంత్రం 6:30 గంటలకు ప్రతి ఇంటి ముందు శ్రీరామ జ్యోతులు వెలిగించి, శ్రీ సీతరాములను ఇంటికి ఆహ్వానించి, టపాసులు కాల్చి, మరో దీపావళిని జరుపుకున్నారు. ప్రతి ఇంటి ముందు ఐదు నూనె దీపాలు వెలిగించారు. అయోధ్య నుండి ఇంటికి వచ్చిన అక్షింతలు తలపై వేసుకొని పెద్ద వారితో ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్లు, బిజెపి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌కు శంకుస్థాపన

**శాసనసభ్యులు మందుల సామెల్**

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



నాగారం మండల కేంద్రంలో సోమవారం స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు గ్రామంలో మంచినీటి కొరత ఉందని ప్రజాపాలన కార్యక్రమంలో దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. ప్రజల సమస్యలు తీర్చడమే ప్రధమ కర్తవ్యం గా భావించి తన సొంత ఖర్చుతో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు పూనుకున్నానని అన్నారు. గత పాలకుల పాలనలో 9 సంవత్సరాలు తీవ్ర మంచినీటి సమస్యలు ఎదుర్కొన్నారని అన్నారు. నెల రోజుల్లో వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు మంచి నీళ్లు అందించాలని నాయకులను గ్రామపంచాయతీ సిబ్బంది నీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావు మండల నాయకులు కన్నేబోయిన వెంకట బిక్షం అనంతల వెంకటయ్య పానుగంటి నరసింహారెడ్డి కన్నేబోయిన అంజయ్య పాశం యాదవ రెడ్డి బయ్యం వెంకన్న మంగ దొడ్ల దశరథ కొలిపాక సాయి కుమార్ ఎలుక కరుణాకర్ గద్దల సైదులు చంద్రశేఖర్ పరుశురాములు నరేష్ మహేష్ వెంకటేష్ రమేష్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
23-01-2024
8

## వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులుగా ఆలకుంట్ల బాలకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త – నాగారం



తెలంగాణ వడ్డెర సంఘం సూర్యాపేట జిల్లా నూతన అధ్యక్షులుగా నాగారం మండల పరిధి లోని ఫణిగిరి గ్రామానికి చెందిన ఆలకుంట్ల బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవిని ఇచ్చిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో వడ్డెర జాతిని విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెర సంఘం అభివృద్ధికి నిస్వార్థంతో కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్య వెంకన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తారి గణేష్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆలకుంట ఉపేందర్ శివరాత్రి రాంబాబు సైదులు నవీన్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రదర్శనలు, ఎగ్జిబిషన్‌లు..

స్కూల్ ప్రిన్సిపల్ శీతల్ శర్మ

సెంట్ మైఖేల్ స్కూల్ లో ఒకే వేదికగా రెండు ప్రదర్శనలు..

విధిగా పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు..

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి




విద్యార్థిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రయోగాత్మకంగా ప్రతి సంవత్సరం ప్రదర్శనలు, ఎగ్జిబిషన్‌లు నిర్వహిస్తున్నట్లు సెంట్ మైఖేల్ స్కూల్ ప్రిన్సిపల్ శీతల్ శర్మ పేర్కొన్నారు. బావి పౌరులైన విద్యార్థులను బావి శాస్త్రజ్ఞులుగా తీర్చిదిద్దేందుకు ఈ ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఒక్కో విద్యార్థికి ఒక్కో విషయంలో ఎనలేని పట్టు ఉంటుందని ఆ పరిజ్ఞానాన్ని ప్రదర్శించేందుకు వేదిక మనం సమకూర్చాలన్నారు. సెంట్ మైఖేల్ స్కూల్ లో సోమవారం యూనివర్సిటీ ఫెయిర్, ప్రిప్రైమరీ పిల్లలకు మామ్స్ అండ్ మంచికిన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనివర్సిటీ ఫెయిర్ ను తొమ్మిద వ తరగతి పై బడిన విద్యార్థుల కొరకు రూపొందించినట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రాంతీయ, అంతర్జాతీయ యూనివర్సిటీల పై అవగాహనాతో పాటు అర్హత వివరాలపై విద్యార్థులకు తెలపటమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. మామ్స్ అండ్ మంచికిన్స్ ద్వారా ప్రిప్రైమరీ పిల్లలకు వారి తల్లిదండ్రులకు పిల్లల విద్యపై వారి ప్రమేయం యొక్క ప్రభావం, మెరుగైన విద్యా పనితీరుకు దోహద పడుతుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువులో హోంవర్క్‌లో సహాయం చేయడం, వారి పురోగతిని పర్యవేక్షించడం, పాఠశాలకు సంబంధించిన విషయాలను చర్చించడం వంటి చురుకైన ఆసక్తిని కనబరిచినప్పుడు, విద్యార్థులు పాఠశాలలో మెరుగైన పనితీరు కనబరుస్తారని. తల్లిదండ్రులు ఇంటి వద్ద పిల్లలకు అదనపు మద్దతు, వనరులను సమకూర్చగలిగితే, ఇది పాఠశాలలో నేర్చుకున్న వాటికి అనుబంధంగా మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ జిఎమ్ సునీల్, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాల అందిస్తామం

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త – ఖమ్మం



సంక్షేమ పథకాల లబ్ధి, అర్హులైన లబ్ధిదారులందరికి అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామ పశు వైద్యశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ రఘునాథపాలెం మండలానికి చెందిన కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథక లబ్ధిదారులకు చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకం క్రింద 57 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116 ల చొప్పున రూ. 57,06,612 లను అందజేసినట్లు అన్నారు. ఇందులో ఈర్లపూడి గ్రామానికి చెందిన 24, చిమ్మపూడి గ్రామానికి 5, పాపటపల్లి గ్రామానికి 5, ఎం. చింతగుర్తి గ్రామానికి 9, కోయచిలక గ్రామానికి 5, రఘునాథపాలెం గ్రామానికి 3, వి. వెంకటాయపాలెం గ్రామానికి 3, వేపకుంట్ల గ్రామానికి 2, మంచుకొండ గ్రామానికి చెందిన ఒక లబ్ధిదారులు వున్నారు. వీరిలో ఎస్సి లు 7 గురు, ఎస్టీలు 31 మంది, బిసి/మైనారిటీలు 19 మంది ఉన్నట్లు మంత్రి తెలిపారు. గ్రామాల్లో మిగులు అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, రఘునాథపాలెం ఎంపిపి గౌరి, ఎంపిడివో రామకృష్ణ, తహసీల్దార్ ఎల్. విల్సన్, ఈర్లపూడి సర్పంచ్ దేవుసింగ్, ఎంపిటిసి జానకిరామ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన బాల రాముడు



**అయోధ్య:** దేశ ప్రజలంతా ఎప్పుడెప్పుడా అని ఆత్రుతగా ఎదురు చూసిన అద్భుత, చరిత్రాత్మక ఘట్టం వైభవోపేతంగా, నిర్విఘ్నంగా జరిగింది. అయోధ్య భవ్య మందిరంలో రామ్‌లల్లా సోమవారం మధ్యాహ్నం ప్రాణప్రతిష్ట జరుపుకున్నాడు. దివ్యమంగళ రూపంతో, మందస్మిత వదనంతో ఐదేళ్ల నీలమేఘ రాముడు భక్తులకు దర్శనం ఇస్తున్నాడు. ప్రత్యక్షంగా వేలాది మంది, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది టీవీల్లో ఈ వేడుకను కనులారా తిలకించి ఆనంద పరవశులయ్యారు. బంగారు ధనస్సు, బాణంతోపాటు విలువైన స్వర్ణ వజ్రాభరణాలు, పూల దండలు, తులసి మాలలతో అద్భుతంగా అలంకరించిన మర్యాద పురుషోత్తముడి విగ్రహం చూపరులను మంత్ర ముగ్ధులను చేసింది. ప్రధాన యజమాని(కర్త) హోదాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఉత్సవాన్ని తన చేతుల మీదుగా నిర్వహించారు. అటంకాలేవీ లేకుండా అనుకున్న ముహూర్తానికే గర్భగుడిలో బాలరాముడి ప్రాణప్రతిష్ట జరిగింది. ఈ కార్యక్రమం తర్వాత నూతన భవ్య మందిరంపై సైనిక హెలికాప్టర్లతో పూల వర్షం కురిపించారు. మన రామయ్య అయోధ్య నగరానికి వచ్చేశాడంటూ ప్రధానమంత్రి మోదీ అతిథుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అయోధ్యలో జరిగిన రామ్‌లల్లా ప్రాణప్రతిష్టను పురస్కరించుకొని దేశ విదేశాల్లో లక్షలాది మంది భక్తులు వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. రాత్రి తమ ఇళ్లలో రామజ్యోతి వెలిగించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు.

### వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు

అయోధ్యలో ప్రాణప్రతిష్ట ఉత్సవాలు సోమవారం ఉదయమే మొదలయ్యాయి. అతిథులు, ప్రముఖులు ఉదయం నుంచే బారులు తీరారు. సంప్రదాయ సంగీత కళాకారులు రాముడి భక్తి గీతాలు ఆలపించారు. సంగీత వాయిద్యాలతో ఆహూతులకు ఆధ్యాత్మిక పరిమళాలు పంచారు. ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీ నుంచి తొలుత అయోధ్య ఎయిర్‌పోర్టుకు, అక్కడి నుంచి ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. పట్టు వస్త్రాలు, పూజా ద్రవ్యాలతో మధ్యాహ్నం ఆలయం లోపలికి అడుగుపెట్టారు. ఆర్‌ఎస్‌ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భాగవత్‌తో కలిసి గర్భగుడి ఎదుట కొన్ని క్రతువులు నిర్వహించారు. అనంతరం గర్భగుడిలోకి ప్రవేశించారు. మోదీ వెంట భాగవత్‌తో పాటు యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులున్నారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు ప్రతిధ్వనిస్తుండగా, జైశ్రీరామ్ అనే నినాదాలు మార్మోగుతుండగా గర్భాలయం లోపల నరేంద్ర మోదీ అభిజిత్ ముహూర్తంలో 84 సెకన్ల వ్యవధిలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. బాలరాముడి పాదాలకు నమస్కరించారు. విగ్రహం చుట్టూ ప్రదక్షిణ చేశారు. ఆ తర్వాత సాష్టాంగ ప్రణామం చేశారు. ప్రాణప్రతిష్ట ముగిశాక ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికనుంచి మోదీ ప్రసంగించారు.

### కుబేర తిల శివాలయంలో మోదీ పూజలు

రామమందిరంలో ప్రాణప్రతిష్ట తర్వాత ప్రధాని మోదీ ఇదే ప్రాంగణంలో ఉన్న కుబేర తిల శివాలయాన్ని దర్శించుకొని, పూజలు చేశారు. శివలింగానికి జలాభిషేకం నిర్వహించారు. శివాలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. ప్రాచీన కుబేర తిల ఆలయాన్ని శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు అభివృద్ధి చేసింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జటాయువు పక్షి విగ్రహాన్ని మోదీ ఆవిష్కరించారు. బాధ్యతల నిర్వహణలో జటాయువు పట్టుదలను ఆయన గుర్తుచేసుకున్నారు.

### 11 రోజుల అనుష్ఠానం విరమించిన ప్రధాని మోదీ

అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట అనంతరం ప్రధాని మోదీ 11 రోజుల అనుష్ఠాన దీక్షను ముగించారు. శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు కోశాధికారి గోవింద్ దేవ్‌గిరి మహారాజ్ ప్రధానికి చరణామృతం (ఉపచారాలకు వాడే పాలతో చేసిన తీపి పానీయం) ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఆయన పాదాలకు ప్రధాని పాదాలకు సమస్కరించారు. ఉపవాస దీక్షను కొనసాగించిన మోదీ భక్తిని దేవ్‌గిరి ప్రశంసించారు. అనుష్ఠానం ఆసాంతం మోదీ కటిక నేలపై శయనిస్తూ కొబ్బరి నీళ్లు మాత్రమే తీసుకున్నారు. రోజూ గంటా 11 నిమిషాల పాటు మంత్ర జపం, ధ్యానం చేశారు.

### రామాలయ కార్మికులకు ఘనంగా సన్మానం

అయోధ్య రామ మందిర నిర్మాణంలో భాగస్వాములైన కార్మికులను ప్రధాని మోదీ ఘనంగా సన్మానించారు. ప్రాణప్రతిష్ట అనంతరం కార్మికులపై ఆయన కృతజ్ఞతాపూర్వకంగా పూలు చల్లారు. దాంతో ప్రాణప్రతిష్టకు హాజరైన వంద మందికి పైగా కార్మికులు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు.

## రాహుల్ యాత్రకు ఆటంకం

(మొదటి పేజీ తరువాయి)..



ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తెలిపారు. 'ఇది అయోధ్య – బటద్రవ థాన్ మధ్య పోటీగా మారడం అసోంకు మంచిది కాదు. కాబట్టి అయోధ్యలో మందిర కార్యక్రమం పూర్తయిన తర్వాత ఆయన బటద్రవ వెళితే మంచిది. ఆయన ఇక్కడికి వచ్చి పోటీ భావనను కలిగించడం మంచిది కాదు' అని అన్నారు. కాగా బటద్రవ నుండి గొగోరు, బోరా తిరిగి వచ్చిన తర్వాత యాత్ర ప్రారంభమైంది.

### నా ఒక్కడికే శాంతి భద్రతల సమస్యా ? : రాహుల్

యాత్ర తిరిగి ప్రారంభమైన తర్వాత రాహుల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వైష్ణవ గురువు శంకరదేవ సిద్ధాంతాలను తాను విశ్వసిస్తానని ఆయన అన్నారు. ప్రజలను ఏకం చేయాలనే తాను కోరుకుంటాను తప్పించి విద్వేషాలను వ్యాపింపజేయబోనని చెప్పారు. 'ఆయన మాకు గురువు వంటి వారు. మాకు మార్గనిర్దేశం చేశారు. అస్సాం వచ్చినప్పుడు ఆయన జన్మస్థలాన్ని సందర్శించి ప్రార్థనలు చేయాలని అనుకున్నాను. శంకరదేవ జన్మస్థలానికి రావాల్సిందిగా ఈ నెల 11న నాకు ఆహ్వానం అందింది. అయితే శాంతి భద్రతల పరిస్థితి నెలకొన్నదని మాకు ఆదివారం సమాచారం ఇచ్చారు. ఈ ప్రాంతంలో ఆ సమస్య ఉండడం ఆశ్చర్యంగా ఉంది. గౌరవ్ గొగోరు, ఇతరులు అక్కడికి వెళ్లవచ్చు. నేను మాత్రం వెళ్లకూడదు. అందుకు కొన్ని కారణాలు ఉండవచ్చు. నాకు తెలీదు. నాకు అవకాశం వచ్చినప్పుడు బటద్రవ వెళతాను. శంకరదేవ చూపిన మార్గాన్ని అస్సాంతో పాటు దేశమంతా అనుసరించాలని కోరుకుంటున్నాను' అని రాహుల్ తెలిపారు.

## 'రియల్' అభివృద్ధికి ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)..



మూసీ నది శుద్ధితో సుందరీకరణ జరిగి పర్యాటకం అభివృద్ధి చెందుతుందన్నారు. తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు హైదరాబాద్ ప్రధాన శక్తిగా మారుతుందన్నారు. హైదరాబాద్‌ను కాలుష్యరహిత నగరంగా మార్చడానికి శివారు ప్రాంతాల్లో ఇండ్రస్టియల్, ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని భట్టి చెప్పారు. 'ధరణి'పై చేసే సూచనలను తాను పరిశీలించడంతోపాటు ధరణిపై ఏర్పాటు చేసిన కమిటీకి అందిస్తానని తెలిపారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం విషయంలో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందన్నారు.

## కార్యకర్తలే కథానాయకులు

(మొదటి పేజీ తరువాయి)..




### కెసిఆర్ అసెంబ్లీకి వస్తే ఎలా ఉంటుందో ఊహించుకోండి

సోషల్ మీడియాలో జరిగిన అసత్య ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టలేకపోయామని కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ అభూత కల్పనలు, అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించిందని విమర్శించారు. తాము ఇంకా మాట్లాడటం మొదలు పెట్టనే లేదు%"%దీనికే కాంగ్రెస్ వాళ్లు ఉలికి పడుతున్నారని పేర్కొన్నారు. కెసిఆర్ అసెంబ్లీకి వస్తే ఇంకెలా ఉంటుందో ఊహించుకోవాలని అన్నారు. అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ నాయకులు కూడా అనుకోలేదని, అందుకే ఇష్టమొచ్చినట్లు హామీలు ఇచ్చారని కెటిఆర్ ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో గెలిచేందుకు రేవంత్ రెడ్డి అడ్డమైన మాటలు చెప్పారని మండిపడ్డారు. హామీలకు కాంగ్రెస్ పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తోందని ఆక్షేపించారు. గ్యారెంటీలు అమలు అయ్యేంత వరకు వదిలేది లేదని స్పష్టం చేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి గత నవంబర్‌లోనే కరెంటు బిల్లులు కట్టవద్దని చెప్పారని గుర్తు చేశారు. నల్గొండ ప్రజలు బిల్లులు కట్టకుండా కోమటిరెడ్డికే పంపాలని సూచించారు. కోమటి రెడ్డి గత నవంబర్‌లోనే కరెంటు బిల్లులు కట్టవద్దని చెప్పారన్నారు. నల్లగొండ ప్రజలు బిల్లులు కట్టకుండా కోమటి రెడ్డికే పంపించాలన్నారు.

### కాంగ్రెస్ తెలంగాణ జుట్టును కేంద్రం చేతిలో పెడుతోంది

సాగర్ ఆయకట్టుకు కాంగ్రెస్ పాలనలో మొదటిసారి క్రాప్ హాలీడే ప్రకటించే దుస్థితి దాపురించిందని కెటిఆర్ మండిపడ్డారు. కృష్ణా బోర్డుకు ప్రాజెక్టులను అప్పగించి తెలంగాణ జుట్టును కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం చేతిలో పెడుతోందని ఆరోపించారు. శ్రీరాంసాగర్ చివరి ఆయకట్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కరెంటు కోతలు మొదలయ్యాయని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి మధ్య సంబంధం నల్లగొండ మున్సిపాలిటీ అవిశ్వాసంలో బయటపడిందని తెలిపారు. రేవంత్ భుజం మీద తుపాకీ పెట్టి ప్రధాని మోడీ బిఆర్ఎస్‌ను కాలుస్తారట అని పేర్కొన్నారు. మైనార్టీ సోదరులకు కాంగ్రెస్, బిజెపి సంబంధం గురించి చెప్పాలని కెటిఆర్ నేతలకు సూచించారు. అదానీని రాహుల్ గాంధీ దొంగ అన్నారని.. రేవంత్ దొర అంటున్నారని కెటిఆర్ అన్నారు.

### సమష్టిగా పనిచేసి నల్గొండ లోక్‌సభ స్థానాన్ని గెలుద్దాం

నల్లగొండలో ఎన్నికల ప్రచార సరళి మనకు అనుకూలంగా ఉన్నట్టే అనిపించిందని కెటిఆర్ అన్నారు. ఎక్కడా ఓటమిపై అనుమానాలు రాలేదని, ఎన్నికల ఫలితాలు మరోలా వచ్చాయని చెప్పారు. సూర్యాపేటలో మాత్రమే గెలిచామని, పార్టీకి ప్రభుత్వానికి సమన్వయం లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఎదురైందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారని పేర్కొన్నారు. ఓటమికి అనేక కారణాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి నల్గొండ లోక్‌సభ స్థానాన్ని గెలుద్దామని కెటిఆర్ అన్నారు.